ప్రజాశక్తి
సోమవారం 20 మే 2024
5
కర్నూలు

సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి కర్నూలు కార్పోరేషన్

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు ముందు తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పని చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్ పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు సూర్జిత్ భవన్లో సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సుందరయ్య 39వ వర్ధంతి సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు అని ఆయన కొనియాడారు. కులవ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని తెలిపారు. ఆయన నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారన్నారు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని చెప్పారు. సుందరయ్య భార్య కూడా సిపిఎంలోని ముఖ్య నాయకురాలు అని అన్నారు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడని ఆయన వివరించారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశారని, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లిన నిరాడంబర జీవి అని ఆయన తెలిపారు. ఆయనను 'కమ్యూనిస్టు గాంధీ'అంటారని తెలిపారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేదని, రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించారన్నారు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్న ఆదర్శమూర్తి సుందరయ్య దంపతులని కొనియాడారు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచారని తెలిపారు. 1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడని తెలిపారు. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని కొనియాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర నాయకులు విజయ్, షరీఫ్, రామకష్ణ, అబ్దుల్లా, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిసిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

సుందరయ్య దేశానికే ఆదర్శం : కెపిఆర్

సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న కె.ప్రభాకర్‌రెడ్డి, గౌస్ దేశాయ్, తదితరులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్ : కర్నూలు నగరంలోని సిపిఎంకార్యాలయం సుందరయ్య భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, సిపిఎంకర్నూలు జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నాయకులు జెఎన్. శేషయ్య, సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా ప్రజా సేవకు అంకితమై ఆడంబరాలకు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. కమ్యూనిస్టు గాంధీగా పేరుందిన ఆయన దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖులని అన్నారు. బాల్యంలో అభ్యుదయ భావాలతో చివరి ఊపిరి వరకు ఆదర్శంగా నిలిచిన నేత సుందరయ్య జీవితం దేశానికి ఆదర్శమని అన్నారు. దోపిడీకి గురవుతున్న వ్యవసాయ కార్మికులను చేరదీసి దేశంలోనే తొలిసారిగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించారన్నారు. దున్నేవాడిదే భూమి అని తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపిన నాయకుడని చెప్పారు. దేశంలో తొలిసారి ఏర్పడిన పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ దేశ అభివృద్ధికి అనేక సూచనలు సలహాలు ఇచ్చారని అన్నారు. నేటి రాజకీయాలు వ్యాపారంగా మారిన ఈ తరుణంలో ఆయన జీవితం దేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.అరుణ, సి.గురు శేఖర్, నగేష్, మహమ్మద్ రఫీ, శేషాద్రి ,శంకర్, భాస్కర్ ,రోశయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్, నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ , మల్లేష్ ,శిరీష, సావిత్రి, పద్మ పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి నాయకులు రాజు, మద్దిలేటి, లోకేష్, నోమేశ్వరి, సుబ్బరాయుడు సుందరయ్య గురించి పాటలు పాడి అందరినీ అలరించారు. సిపిఎం కార్యకర్తలు ప్రజాసంఘాల కార్యకర్తలు హమాలీ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

తుంగభద్ర నదిలో టెన్షన్ టెన్షన్

ప్రజాశక్తి-కౌతాళం : కర్నూలు జిల్లా కౌతాళం మండలం మురళి, గుడి కంబాలి ఇసుక రీచ్‌లను కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం జిల్లా కలెక్టర్ తనిఖీతో తుంగభద్ర నదిలో టెన్షన్ టెన్షన్ నెలకొంది. ఒకవైపు ఎపి జిల్లా అధికారులు, మరోవైపు కర్ణాటక అధికారులు తర్జనభర్జన మధ్య వాతావరణం వేడెక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి. మురళి గుడి కంబాలి ఇసుక రీచ్ లో నుండి ఇసుక భారీగా తరలి వెళుతున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రీచ్‌ల వద్ద వాహనాల ఆనవాళ్లను అధికారులు గుర్తించారు. మురళి రీచ్ వద్ద తుంగభద్ర నదిలో హిటాచి ఉండడంతో అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సీజ్ చేయాలని ఆదేశించారు. అంతలోనే కర్ణాటక అధికారులు రంగ ప్రవేశం చేయడంతో వాతావరణం వేడెక్కింది. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా మాన్వి తాలూకా మద్లాపూర్ వద్ద కర్ణాటక అధికారులు ఇసుకను తరలిస్తున్నారు. తుంగభద్ర నదిలో ఉన్న హిటాచి కర్ణాటకకు చెందిందని ఆ రాష్ట్ర అధికారులు మన జిల్లా అధికారులతో వాదించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు రెండు రాష్ట్రాల అధికారుల మధ్య చర్చలు కొనసాగాయి. చివరికి కర్ణాటకకు చెందిన హిటాచి అని గుర్తించడంతో సీజ్ చేయాలని జారీ చేసిన ఆదేశాలు వెనక్కి తీసుకున్నారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వాహనాలలో ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రసాద్, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, కౌతాళం తహశీల్దార్ అలెగ్జాండర్, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో వివరాలు సేకరిస్తున్న కలెక్టర్ సృజన

నీటి సమస్యపై ఎప్పటికప్పుడు అప్రమత్తం

- 27 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా
- 60 శాతం జలజీవన్ మిషన్ పనులు పూర్తి
- ప్రజాశక్తితో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

'జిల్లాలో ఈ ఏడాది తీవ్ర వేసవి తాపానికి పెరిగిన ఉష్ణోగ్రతలకు నీటి కష్టాలు చాలా పెరిగాయి. చాలా గ్రామాల్లో బోర్లలో నీరు ఎండిపోయి బావులు,సెలిమెల్లో నీటిని తీసుకుని దాహార్తి తీర్చుకున్నారు. అసలు నీరు లేని గ్రామాలు జిల్లాలో 27 ఉన్నాయి. వాటికి రోజుకు నీటి సరఫరా చేపట్టి ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయాలు ఆలోచనలు అమలు చేసి ఎక్కడ ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా అధిగమించాం' అని అర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బి.నాగేశ్వరరావు తెలిపారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

జిల్లాలో ఎన్ని గ్రామాలకు నీటి సరఫరా చేశారు. రోజుకు ఎన్ని ట్యాంకర్ల ద్వారా అందించారు?

ఎస్ఇ : జిల్లాలో మొదట ప్రాథమిక అంచనా వేసి గ్రామాలను ఎంచుకున్నాం. అయితే అంచనా కంటే తక్కువ గ్రామాలు తాగునీటి ఎద్దడి ఉందని గుర్తించి వాటికి నీటిని అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని అందించాము. జిల్లాలో 27 గ్రామాలలో రోజుకు 132 ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నాము.

ఎన్ని మండలాల్లో నీటి సమస్య ఉంది?

ఎస్ఇ: దాదాపు 8 మండలాలు నీటి సమస్య ఉంది. అందులో ప్రధానంగా తుగ్గలి 13 గ్రామాలు, అస్పరి 4 గ్రామాలు, మంత్రాలయం 2, ఓర్వకల్ 4, పత్తికొండ 1, కర్నూలు 1, వెల్దుర్తి 1, మద్దికెర 1 గ్రామం ఉన్నాయి. ఈ మండలంలోని గ్రామాలకు ఎన్ని ట్యాంకర్లు నీరు అవసరం అంచనా వేసి అందుకు తగినట్టుగా ప్రణాళిక చేసి అందిస్తున్నాం. ఎప్పటికపుడు జేఈ, ఏఈ, డిఈలు, ఈఈలు పర్యవేక్షణ చేస్తున్నారు. ఆర్డబ్ల్యూఎస్ 1 అనే యాప్ ద్వారా ప్రతి విషయాన్ని పరిశీలిస్తున్నాం.

ఎన్ని నీటి పథకాలు ఉన్నాయి. ఎన్ని పని చేస్తున్నాయి?

ఎస్ఇ: జిల్లాలో 33 నీటి పథకాలు ఉన్నాయి. అన్నీ పని చేస్తున్నాయి. వాటి ద్వారా 351 ఆవాసాలకు నీటిని అందిస్తున్నాం.

ఎన్ని నీటి ట్యాంక్‌లు, చేతి పంపులు ఎన్ని ఉన్నాయి. ఎన్ని పనిచేయడం లేదు?

ఎస్ఇ: : జిల్లాలో పిడబ్ల్యూఎస్, ఎంపీడబ్ల్యూఎస్ కింద 1779 నీటి ట్యాంక్‌లు ఉన్నాయి. అందులో 1774 ట్యాంక్‌లు పని చేస్తున్నాయి. జిల్లాలో చేతి పంపులు 4483 ఉన్నాయి. అందులో 4216 పని చేస్తున్నాయి. 286 వాటిలో వేసవి వల్ల నీరు రావడం లేదు. 20 పంపులు మరమత్తుల్లో ఉన్నాయి. వాటిని బాగు చేశాము.

జలజీవన్ మిషన్ పనులు జిల్లాలో ఎంత పూర్తి అయ్యాయి. వాటి పనుల పురోగతి ఏమిటి?

ఎస్ఇ: జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. 1026 పనులు ఉన్నాయి. మొత్తం రూ.531.69 కోట్లు దీని బడ్జెట్. అందులో 465 టెండర్లు నిర్వహించాం. 255 పనులు పూర్తి అయ్యాయి.177 పురోగతిలో ఉన్నాయి. 33 ప్రారంభం దశలో ఉన్నాయి. 555 పనులకు టెండర్లకు రాలేదు. మళ్ళీ వాటికి టెండర్లు పిలుస్తాము. ఇప్పటిదాకా రూ.57 కోట్లు పనులు పూర్తి అయ్యాయి.

జిల్లాలో ఇంటికి కుళాయి కనెక్షన్లు ఎంత వరకు నిర్వహించారు. ఎప్పటికి పూర్తి అవుతాయి?

ఎస్ఇ: జిల్లా వ్యాప్తంగా ఇంటికి కుళాయి అందించడంలో చాలా వేగంగా పనులు నిర్వహిస్తున్నాము. 2,54,7751 కనెక్షన్లు ఇవ్వాలి. అందులో 1,31,842 కనెక్షన్లు అందించాము. ఇప్పటికి చాలా వరకు పనులు పూర్తి చేశాము.

మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఉన్నాయా?

ఎస్ఇ: జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా జిల్లా ఉన్నతాధికారులు చాలా సలహాలు సూచనలు అందించడం వల్ల చాలా అభివృద్ధిని సాధించాము. అంచనా వేసి ప్రతి పనికి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా ప్రజలు నీటిని ఎక్కడా వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలి. గ్రామాల్లో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉన్నా సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను, లేదా పంచాయితీ అధికారులను సంప్రదించవచ్చు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చేయడం కోసం నిరంతరంగా అధికార యంత్రాంగం పని చేస్తుంది.

రీటా నేర్చిన పాఠం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కార్మిక రంగంలో పనిచేస్తూ తన అనుభవాలను పుస్తక రూపంలో తెచ్చిన బృందాకరత్ రచించిన రీటా నేర్చిన పాఠం పుస్తకావిష్కరణ కార్మిక కర్షక భవన్లో ఆదివారం సిఐటియు నాయకులు చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి. అంజిబాబు మాట్లాడుతూ రీటా నేర్చిన పాఠం పుస్తకంలో బృందాకరత్ తన అనుభవాలను తెలియజేశారన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో ఎమర్జెన్సీ లో కూడా కార్మిక రంగంలో కార్యకర్తలు ఎలా పనిచేయాలో అనుభవాలు తెలియజేస్తున్నాయని అన్నారు. కార్మిక నాయకులు పోరాటాలు సమ్మెల్లో ఎలా కృషి చేయాలో బిర్లా మిల్స్‌లో సమ్మె అనుభవాలు ప్రతి కార్మిక నాయకుడికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్మికులను ఐక్యపరిచితే నిర్బంధంలో కూడా విజయాలు సాధించవచ్చునని ఆమె అనుభవాలు తెలియజేస్తున్నాయన్నారు. కార్మిక రంగంలో పని చేసే ప్రతి సిఐటియు కార్యకర్త రీటా నేర్చిన పాఠం పుస్తకాన్ని చదవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సాయిబాబా విజయ్, గోపాల్, ప్రభాకర్, జె .నాగేశ్వరరావు, బతుకన్న తదితరులు పాల్గొన్నారు.

రీటా నేర్చిన పాఠం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అంజిబాబు, రాధాకృష్ణ

చందోలిలో పూతదశలో ఉన్న మామిడి తోట

పండ్లు తోటలతో రైతుకు ఆదాయం

ప్రజాశక్తి-పత్తికొండ

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పండ్లు తోటల పెంపకం 100 రాయితీ కల్పిస్తూ రైతులను ప్రోత్సహిస్తుంది. కర్నూలు జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పత్తికొండ. పత్తికొండ ప్రాంతం నిత్యం కరువుకాటకాలలో సరైన వర్షాలు లేక వేసిన పంటలు చేతికి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలసలు నివారించి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పండ్లతోటల పెంపకంపై ప్రత్యేక దష్టి సారించింది. మండలంలోని పత్తికొండ , చందోలి, హోసూరు పందికోన, చిన్నహుల్తి గ్రామీణ ప్రాంతంలోని రైతులకు పండ్లతోటలు, పూల మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారు. గత ఎడాది 240 ఎకరాలలో 102 మంది రైతులు పండ్ల తోటలు సాగు చేశారు. ఈ ఏడాది400 ఎకరాలకు గాను 129 ఎకరాలలో 36 మంది రైతులు పండ్లతోటలను సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 17 రకాల పండ్లు మొక్కలను పంపిణీ చేస్తుంది. మామిడి, జామ, చీని, అల్లనేరడి, దానిమ్మ , కొబ్బరి ,సీతాఫలం, మునగ, తదితర మొక్కలను రైతులకు అందజేస్తారు. పొలంలో గుంతలు తీయడం, పండ్లు మొక్క నాటే వరకు ప్రభుత్వమే ఖర్చు భరిస్తుంది. మూడు సంవత్సరాల వరకు నిర్వహణకు ఖర్చు కింద నిధులు కూడా మంజూరు చేస్తుంది. ఐదు ఎకరాల లోపు చిన్న సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవచ్చు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు అవగాహన కల్పిస్తున్నారు.

రైతులు దరఖాస్తు చేసుకునే విధానం: దరఖాస్తు చేసుకోవడానికి పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు , జాబ్ కార్డు, పొలం రిజిస్ట్రేషన్ వన్ బి, మట్టి నమూనా పరీక్ష రిపోర్ట్, రైతు బ్యాంకు పుస్తకం కలిగి ఉండాలి.



రైతులను ప్రోత్సహిస్తున్నాం: ఎపిఒ వెంకటేశ్వర్లు : పండ్లతోటల పెంపకానికి రైతులను ప్రోత్సహిస్తాం. రాబోయే రోజుల్లో అధిక దిగుబడి వస్తుందని రైతులకు తెలియజేస్తాం. ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను సకాలంలో అందిస్తాం. ఎవరైనా ఆసక్తి గల రైతులు భూమి, ఇతర పత్రాలతో తమను సంప్రదించాలని కోరారు.

మామిడి పంట పూత దశ: శాంతి కుమార్ రెడ్డి చందోలి గ్రామం

రెండెకరాలలో మామిడి మొక్కల నాటాను. మూడు సంవత్సరాలు పూర్తయింది. మామిడి పంట పూత దశలో ఉంది.

వైభవంగా వీర బ్రహ్మేంద్రస్వామి తొలి రథోత్సవం

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లో వీర బ్రహ్మేంద్ర స్వామి తొలి రథోత్సవం ఆదివారం వైభవంగా సాగింది. భక్తులు పాల్గొని స్వామి వార్లకు మొక్కులు తీర్చుకొన్నారు. ఇక్కడే పురోహితులు, ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

సామాజిక స్పృహతో సహకరించాలి

పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సమాజంలో పేదలను ఆదుకునే బాధ్యత కేవలం ప్రభుత్వాలకే అన్న ఆలోచనలు వదలివేసి సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లోని శ్రీ గురుదత్త పాలి క్లినిక్‌లో పేద మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత లాభాన్ని కొంతమనుకొని పొరుగు వారికి సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమాజంలో పేదలను ఆదుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత గానే చాలామంది భావిస్తున్నారని, అలా కాకుండా సామాజిక సేవ దృక్పథంతో తమ వంతుగా పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగానే తాను పేదల కోసం తనకున్న పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని వివరించారు. సమాజంలో ఎంతోమంది ధనికులు ఉన్నారని, వారంతా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవత సేవా దక్పథంతో ముందుకు వస్తే సమాజంలో పేదరికం తగ్గించేందుకు అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం సమాజంలో విద్య ,వైద్యంతో పాటు ఎంతోమంది సరైన ఆహారం దొరక్క ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని ఆర్థికంగా ఉన్నవారు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. పేదలకు సేవ చేయడంలో తన వంతు బాధ్యతను నెరవేరుస్తున్నానని సీనియర్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధి దుపాడు వద్ద 44 నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాండు (41) దుర్మరణం చెందారు. గూడూరుకు చెందిన పాండు అశోక్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వసతిగహంలో వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు. కూరగాయలు తీసుకువచ్చేందుకు రహదారిపైకి వచ్చిన పాండును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా సుందరయ్యకు ఘననివాళి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న సుందరయ్య సర్కిల్ వద్ద న్యూ సిటీ నగర కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు అధ్యక్షత వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డి.గౌస్ దేశాయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు, ఐలు రాష్ట్ర నాయకులు కెంగార కుమార్, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గురు శేఖర్, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు మాట్లాడారు. చిన్న వ్యాపారుల సంఘం నగర కార్యదర్శి ఎస్ఎండి.రఫీ, వేర్‌హౌస్‌హమాలి యూనియన్ అధ్యక్షులు ఇ.విజయుడు, నాగరాజు, రాజు, జయన్న,కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్, రోషి, ఆటో యూనియన్ నాయకులు కర్ణ పాల్గొన్నారు.

సుందరయ్య, ఇకె.నయనార్‌కు ఘననివాళి

వెల్దుర్తి : వెల్దుర్తి మండల కేంద్రంలోని స్థానిక మోటార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆఫీసులో సిఐటియు మండల అధ్యక్షులు రాజు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య , ఇకె. నాయనార్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు వై.నగేష్ మాట్లాడారు. సిఐటియు నాయకులు వెంకటరాముడు, మహేష్, నాగరాజు, శీను, సలాం, బద్రి, హమాలి యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ, ప్రజాసంఘాల నాయకులు రమేష్, బండ్లయ్య, బలరాముడు, పెద్దయ్య, రాము, రవితేజ, రామాంజనేయులు మహేష్ పాల్గొన్నారు.

రజకసంఘం జిల్లా కార్యాలయంలో : ఎపి రజక వత్తిదారుల సంఘం కర్నూలు నగర కమిటీల ఆధ్వర్యంలో సంఘం జిల్లా కార్యాలయంలో రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. గురుశేఖర్, న్యూసిటీ అధ్యక్షుడు సి.రాముడు, కార్యదర్శి సి.శేషాద్రి, ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసులు, అధ్యక్షురాలు సి.జయమ్మ, నగర నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు సూర్యనారాయణ భవన్‌లో సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుధాకరప్ప అధ్యక్షతన సుందరయ్య వర్ధంతిసభ నిర్వహించారు. ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు ఎం.గోపాల్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి సి. హెచ్ సాయిబాబా, కల్లూరు వార్డు సిపిఎం కార్యదర్శి శీను, కల్లూరు సిపిఎం నాయకులు గోవిందు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

శరీన్ నగర్, క్రిష్ణా నగర్ లలో: శరీన్ నగర్ హమాలీ కార్మికుల అధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. నాయకులు ప్రసాద్ శర్మ, జెఎన్. శెషయ్య సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శరీన్ నగర్ పార్టీ కార్యదర్శి జి.ఏసు సిపిఎం న్యూసిటీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.సాయిబాబా, క్రిష్ణా నగర్ పార్టీ కార్యదర్శి ఎం.లక్ష్మయ్య మెడికల్ రెప్ శంకర్, ఎ.రవికుమార్, హమాలీ కార్మికుల కార్యదర్శి సి.కోటి, పి మధు, సి చైతన్య, యు. రాజుపాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : సిపిఎం ఓర్వకల్లు మండల కార్యదర్శి బి నాగన్నఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నాయకులు ఎస్.మధుసూదన్ అధ్యక్షతన నన్నూరు గ్రామంలో నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

లక్ష్మీ నగర్‌లో: లక్ష్మీనగర్‌లో సుందరయ్య వర్ధంతి సభలో సిపిఎం నాయకులు వి వెంకటేశ్వర్లు, నాయకులు సి.శేషాద్రి, ఎల్లగౌడ్, శ్రీనివాసులు, చందు, శ్రీరాములు నరసింహ, ఎ. లీలావతి, సీతరాముడు పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు సిటీ కొత్త బస్టాండ్ దగ్గర ఆర్‌టిసి ఇన్ గేట్ ఆటో స్టాండులో ఆటో యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఆటో యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు, పార్టీ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి టి.రాముడు తదితరులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్దపాడు, గోగులపాడు, సల్కాపురం, గూడూరు, ఉల్చాల, పర్ల తదితర గ్రామ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

ఓర్వకల్లులో

లక్ష్మీనగర్‌లో

సూర్యనారాయణ భవన్‌లో

హైవేపై హిజ్రా వికృత చేష్టలు

ప్రజాశక్తి-మంత్రాలయం

మంత్రాలయం మండలం మాధవరం నుంచి ఆదోనికి వెళ్లే హైవే పై హిజ్రాలు వాహన దారుల పట్ల వికృత చేష్టలతో అసభ్యకరంగా ప్రవర్తించి ఇబ్బందులు పెడుతున్నారని ప్రయాణికులు ఆవేధన వ్యక్తం చేశారు. రచ్చుమర్రి గ్రామ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద వచ్చు వాహన దారులను నిలిపివేయడం డబ్బు డిమాండ్ చేయడం, లేవు అన్న వారితో సిగ్గు లేకుండా వంటి పై ఉన్న వస్త్రాలను పైకెత్తి తమ అవయవాలను చూపిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారని, ఇది అసభ్యకరంగా ఉంటుందని వాపోతున్నారు. డబ్బు ఇవ్వకుంటే ఇక్కడే నిన్ను పట్టుకుని రోడ్డు పై కూర్చో మంటామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని గోడు వినిపించారు. ప్రయాణికుల ప్రక్కన తల్లులున్నా, అక్కా చెల్లెళ్ళు ఉన్నా, భార్యలు ఉన్న స్త్రీలు పిల్లలు ఎవరు ఉన్నా కూడా అసభ్యకరమైన పదజాలాలతో దూషిస్తున్నారను. డబ్బు ఇవ్వని వారికి తమ పై వస్త్రాలు ఎత్తి చూపిస్తూ ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నారని, వీరిపట్ల పోలీస్‌వారు తగుచర్యలు తీసుకొని నియంత్రించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

300 సిమెంటు బస్తాలు విరాళం

మాట నిలుపుకున్న ధరణీధర్ రెడ్డి

ప్రజాశక్తి- మంత్రాలయం

ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట ఇచ్చిన వైసిపి యువనేత వై.ధరణీధర్ రెడ్డి చర్చీల నిర్మాణానికి 3 వందల సిమెంటు బస్తాలు అందజేసి మాట నిలుపుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కౌతాళం మండల పరిధిలోని పొదలకుంట, మదిరి గ్రామాల్లో సిఎస్ఐ చెర్చీలకు అవసరమైన సిమెంటును పంపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు వై.ధరణిధర్ రెడ్డిని రెండు గ్రామాల దళిత క్రిష్టియన్లు ధరణిధర్ రెడ్డిని చర్చి నిర్మాణానికి మీ వంతు సహాయం కావాలని అడిగారు. ఈ నేపథ్యంలో అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ నా వంతు విరాళంగా 3 వందల బస్తాల సిమెంట్ ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాంపురం రెడ్డి సోదరులు చేసి చూపిస్తారని ఆ రెండు గ్రామాల పెద్దలు రామయ్య, పాలక్షి, చాగి చంద్రయ్య, కత్తి గోవిందప్ప, బాలయ్య గారి ముకయ్య, నగేష్,కంటేప్ప, యువ నాయకులు వెంకటేష్ లు పాల్గొన్నారు. వారి సమక్షంలోనే 3 వందల బస్తాల సిమెంట్ ను గ్రామాలకు చేర్చారు.

సుందరయ్య ఆశయాలు ముందుకు తీసుకెళ్దాం

- సుందరయ్యకు ఘన నివాళులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కార్యకర్తలుగా ఆయనకి ఇచ్చే ఘనమైన నివాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు పి గోవిందు అధ్యక్షతన సుందరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బి. రామాంజనేయులు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా ప్రజాసేవకు అంకితమై, ఆడంబరాలకు, ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు గాంధీగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. సుందరయ్య గారు 17 ఏళ్ల వయసులోనే గాంధీ గారు బ్రిటిష్ వాళ్ళకి వ్యతిరేకంగా ఇచ్చిన పోరాట పిలుపునందుకొని జైలుకు వెళ్లారు. ఒక భూస్వామ్య కుటుంబంలో పుట్టి తన భూమిని భూమిలేని నిరుపేదలకు పంచారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలని అనేక పోరాటాలు సుందరయ్య చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, రాఘవరెడ్డి, మూర్తి పార్టీ కార్యకర్తలు ఇస్మాయిల్, తిమ్మప్ప, ఆటో రాజు, సుభాన్, చేనేతలక్ష్మన్న, మహిళలు శివలక్ష్మి, రంగ లక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

ఆదోని : పీడిత ప్రజల ఉద్యమాల రథసారథి పుచ్చలపల్లి సుందరయ్య పోరాట పటిమ ఆయన జీవితం ఆదర్శప్రాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ కొనియాడారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ సుందరయ్య భవన్‌లో సిపిఎం మండల కార్యదర్శి లింగన్న అధ్యక్షతన జరిగింది. అంతకుముందు సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, వెంకటేషులు, సీనియర్ నాయకులు ఈరన్న పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,తిప్పన్నా, వీరారెడ్డి, ఉచీరప్పా, నాయకులు నాగరాజు, వీరేష్,కృష్ణమూర్తి అజీమ్ ఖాన్ ,శ్రీనివాసులు, వెంకటేష్, నాగేంద్ర, తిక్కప్ప, రామాంజనేయులు , లక్ష్మన్న పాల్గొన్నారు.

కౌతాళం : మండలం కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహానుభావుడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ, మహనీయులు, పీడిత ప్రజల ఆశాజ్యోతి, తెలంగాణ సాయుధ పోరాట యోధులు సుందరయ్య అని కొనియాడారు.

దేవనకొండ : అట్టడుగు వర్గాల అభ్యున్నతకై కార్మిక, కర్షక, హక్కులకై సుందరయ్య సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి అని నేటి సమకాలీన రాజకీయాలలో పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా నాయకులు బి.వీర శేఖర్ పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి పురస్కరించుకొని దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక సీఐటీయూ కార్యాలయం ముందు ఆయనకు సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు ఘనంగా ఆదివారం నివాళులర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెర నుండి దేశ సంపూర్ణ స్వాతంత్ర స్వేచ్ఛకై వీరోచితంగా పోరాడి ఘనత సుందరయ్యది అని, స్వాతంత్రం అనంతరం భారత దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని, పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడిగా అదే విధంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై సమరశీలమైన పోరాటాన్ని గళాన్ని విప్పారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు రమేష్, బండ్లయ్య,బలరాముడు, పెద్దయ్య, రాము, రవితేజ, రామాంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హోళగుంద : సిపిఎం కార్యాలయంలో సుందయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు పెంపొందించడం, కార్మిక కర్షక ఐక్యత, పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం, బూర్జువా భూస్వామ్య రాజ్యం శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి ఉంటయన్నారు. సరైన మార్క్సిస్టు, లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో పుచ్చలపల్లి సుందరయ్య ఒకరన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి రవికుమార్, హమాలీలు హంపయ్య, నాగప్ప, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

- సుందరయ్య వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు , వేదికపై గోవిందు

కోసిగి : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఎం కోసిగి మండల కన్వీనర్ రాముడు కోరారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కోసిగిలో సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా న నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీగా వెలుగొందిన మహా నాయకులలో పుచ్చలపల్లి సుందరయ్య ఒకరని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ప్రజాసేవకు నిబద్ధుడై కుటుంబాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని, చట్టసభలకు సైతం సైకిల్‌పై వెళ్లిన నిరాడంబరుడు నిస్వార్థంగా ప్రజాసేవ చేసి చరిత్ర పుటల్లో నిలిచిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వీరేష్, రామకోటి హనుమంతు, కరెప్ప, వెంకటేశ్వర్లు, చిన్నన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు: పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధిస్తామని సిపిఎం సీనియర్ నాయకులు కె పి.నారాయణస్వామి తెలిపారు. ఆదివారం ఆలూరులో జ్యోతి బసు భవన్‌లో కెపి నారాయణ స్వామి అధ్యక్షతన సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ మాట్లాడుతూ సుందరయ్య జీవితవిషేశాలు, సాధించిన విజయాలను వివరించారు.

ఆదోనిలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న పిఎస్.రాధాకృష్ణ, వీరన్న తదితరులు

పెద్దకడబూరు: కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శనీయుడని సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న,నాయకులు పరమేష్ అన్నారు. పెద్దకడబూరు లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు నాయకులు ఈరన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి: పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నడుద్దామని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, కార్యదర్శి వర్గసభ్యులు బాలకృష్ణ అన్నారు. ఆస్పరి తో పాటు కైరుప్పల గ్రామంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు మాణిక్యప్ప, రామాంజనేయులు, రవి, నరసింహులు, వీరభద్ర, ఆటో యూనియన్ నాయకులు బలరాం,రమేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో రాఘవేంద్రుని నిజ బృందావన దర్శనం

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో భక్తులకు రాఘవేంద్రుని నిజ బృందావన దర్శన భాగ్యం కల్పించారు. ఆదివారం ఏకాదశి తిథి సందర్భంగా స్వామి వారి బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చన తో పూజలు నిర్వహించి బృందావనాన్ని కాషాయ వస్త్రాలతో తులసి మాలతో అలంకారించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూలరాములకు విశిష్ట పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. ఏకాదశిని పురస్కరించుకుని స్వామి వారికి నైవేద్య సమర్పణ లేకపోవడంతో భక్తులకు కూడా అన్నదానం, పరిమళ ప్రసాదం విక్రయం లేక పోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం.

ప్రజాసేవకు అంకితమవడమే సుందరయ్యకు అసలైన నివాలి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్ : ప్రజలకు సేవ చేసి వారికి వెన్నంటి ఉండడమే నిజమైన కర్తవ్యం అని అది సుందరయ్య స్ఫూర్తిగా ఆదర్శం అని అలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల కెవి. నారాయణ అన్నారు. సుందరయ్య వర్ధంతి సభ కర్నూలు మండలం ఇ తాండ్రపాడు గ్రామంలో మండల కార్యదర్శి పిబి ఉషనయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఒక్కసారి ప్రజా ప్రతినిధి అయితే కుటుంబం జీవిత కాలం తిన్నా తరగని ఆస్తులను కూడబెట్టే రోజుల్లో మనం ఉన్నామని కానీ నాడు సుందరయ్య తనకున్న యావదస్తిని పేదలకు పంచిపెట్టి బిడ్డల్ని కనకుండా నిస్వార్థ సేవ చేసిన మహానుభావుడు సుందరయ్య అన్నారు. గ్రామీణ పేదల కోసం వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కూలీ పోరాటాలు నిర్వహించి వారికి అండగా నిలిచారన్నారు. భూ పోరాటల ద్వారా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పోరాటాలు చేసి పది లక్షల ఎకరాలు భూమిని పంపిణీ చేసిన ఘనత సుందరయ్యకు దక్కిందన్నారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై పనిచేసిన సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయన నిజమైన వారసులమని, ఆయనకు నిజమైన ఘన నివాళి అర్పించిన వారిని అవుతామని వారన్నారు. గ్రామ సర్పంచ్ పి బాలపీర మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన వారసులుగా పనిచేస్తామని గ్రామంలో ఇప్పటికే పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు పంచలింగాల మాజీ సర్పంచ్ బి .వెంకటేశ్వర్లు, స్థానిక గ్రామ నాయకులు ఎంఎస్. బాబు, బి రామాంజనేయులు, వెంకటస్వామి, హుస్సేన్, బడేమహిళలు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

కర్నూలు అగ్రికల్చర్ : కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో లారీ హమాలి యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.రాముడు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయి బాబా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు ఎం .వెంకటేశ్వర్లు, కార్యదర్శి యు.బీసన్న, నాగన్న, మధు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇ.తాండ్రపాడులో సుందరయ్యకు నివాళి అర్పిస్తున్న నారాయణ, సర్పంచ్ బాలపీర ,తదితరులు

కెవిపిఎస్ కార్యాలయంలో సుందరయ్యకు నివాళి

రాయితీ విత్తనాలకు పేర్లు నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయాధికారి జీరా గణేష్

ప్రజాశక్తి -మంత్రాలయం

ప్రభుత్వం నుండి మంజూరైన రాయితీ విత్తనాలు అవసరమైన రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ సూచించారు. ఆదివారం ఆయన విలేకరులకు సమాచారం అందించారు. ఖరీఫ్ సీజన్ లో మండలంలోని రైతులకు 96 క్వింటాళ్ల వేరుశనగ అవసరం ఉందని ప్రతిపాదనలు పంపగా మొదటి విడత కింద 31 క్వింటాళ్లు మంజూర్కైనట్లు తెలిపారు. మిగిలిన ప్రతిపాదనలు పంపిన పిల్లిపెసురు, 5 క్వింటాళ్లు జీలుగ, 1.5 క్వింటాళ్లను మంజూరు అయినట్లు చెప్పారు. రాయితీ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ఆదార్ కార్డు ఆధారంగా పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ఘనంగా రథోత్సవం

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని మండలం పెసల బండ గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి దంపతుల ప్రతిమలకు జలాభిషేకం, కుంకుమార్చన నూతన వస్త్ర సమర్పణ, హోమం చేసి భక్తులకు అన్నదానం, ప్రత్యేక పూజలు చేశామని ఆలయ ధర్మకర్త కురువ క్రిష్టప్ప తెలిపారు. సాయంత్రం ఆలయ ఆవరణ నుండి మల్లప్ప తాత సమాధి వరకు స్వామివారి రథోత్సవం ఊరేగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇస్వీ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మిద్దె పై నుంచి పడి వ్యక్తి మృతి....

భార్య,బంధువులపై తండ్రి ఫిర్యాదు...

ప్రజాశక్తి-ఆలూరు:

ఆలూరు మండలం అరికేర గ్రామంలో శనివారం రాత్రి పాండురంగ (27) మిద్దె పై నుండి క్రింద పడి మృతి చెందాడు. మృతుడికి భార్య తిరుమలమ్మ,ఏడేళ్ల కుమారుడు ఉన్నారు. తన కుమారుడు మృతి కి పలు అనుమానాలు ఉన్నాయని భార్య, ఆమె బంధువులు కారణం అంటూ మృతుడి తండ్రి గోవిందు ఆలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోస్ట్ మార్టం చేయించారు.

ఫలితాల్లో ఆదర్శం మోడల్ పాఠశాల

- క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ రాణింపు
- ఇంటర్ దరఖాస్తులకు 22న చివరి తేదీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన భవనాలు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనలతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధిస్తున్నారు. మండలంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండలంలోని అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది మండల కేంద్రమైన గోనెగండ్ల లోని గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద ఉన్న ఎపి మోడల్ పాఠశాల. కేవలం చదువులోనే కాకుండా ఈ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని రాణిస్తూ పాఠశాలకు వన్నెతెస్తున్నారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు క్రమశిక్షణ దేశభక్తి నాయకత్వ లక్షణాలు పెంపొందించే ఎన్‌సిసి ఉండడం ఈ పాఠశాల ప్రత్యేకత...

గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు మోడల్ పాఠశాల వరంగా మారింది. ఈ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సృజనాత్మకమైన పరిశీలనాకత్మక పద్ధతులలో పాఠాలు బోధిస్తారు. చదువులో వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటారు. గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె వద్ద 2013లో ప్రారంభమైన మోడల్ పాఠశాలలో 717 మంది విద్యార్థులు ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసిస్తున్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు దూరంగా ఉండే గ్రామాలైన కున్నూరు, బి అగ్రహారం, బయలుప్పల, గంజిహళ్లి, తిప్పనూరు, అల్వాల, పిల్లిగుండ్ల గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులకు ఈ పాఠశాల ఓ వరమని చెప్పవచ్చు.

విద్యార్థిని అభినందిస్తున్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

పది, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ

పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు99 మంది పరీక్షలు రాయగా 82 మంది పాసయ్యి 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం శిల్ప 552 మా ంర్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా టి వెంకట రాముడు 545, కె ఉదయ్ 533 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 113 మంది పరీక్షలకు హాజరుకాగా105 మంది పాస్అయ్యి 90 శాతం ఫలితాలు సాధించారు. బైపీసీలో ఎంబి శ్రావణి 953 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మొదటి సంవత్సరం పరీక్షలకు 105 మంది పరీక్ష రాయగా 93 శాతం ఉత్తీర్ణత పొందారు. బి శ్రీజ బైపిసిలో 430, ఎంపిసిలో కె అంకిత 456, సిఇసి లో ఎ వైశాలి 462 మార్కులు సాధించారు.

క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలలో రాణింపు

క్రీడలు వైజ్ఞానిక ప్రదర్శనలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పలువురు విద్యార్థులు రాణిస్తూ ప్రతిభను చాటుతున్నారు. గత అక్టోబర్ 15 నుంచి 19 వరకు టి నరేంద్ర నాయుడు జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాడు. కె గణేష్ ఆచారి డిసెంబర్ 11న ఏలూరులో త్రో బాల్ స్టేట్ మీట్ లో ప్రతిభ చూపి ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నాడు. డిసెంబర్ 14న సి మహేంద్ర నరసరావుపేటలో నిర్వహించిన స్టేట్ మీట్ రిలే 4.400 లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు.

బంగారు భవిష్యత్తుకు పునాది : - ప్రిన్సిపల్ షాహినా పర్వీన్.

మంచి నడవడిక ప్రవర్తన విలువలతో కూడిన విద్య ద్వారా మీ పిల్లలబంగారు భవిష్యత్తుకు పునాది ఆదర్శ పాఠశాల అని ప్రిన్సిపల్ శ్రీమతి షాహినా పర్వీన్ అన్నారు. ఇంటర్మీడియట్లో ప్రవేశాలకు ఆన్లైన్ ప్రక్రియఈ నెలలోనే ప్రారంభమైందని ప్రవేశాలకు చివరి తేదీ ఈ నెల 22 అని, పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి ఉందని అన్నారు.

ప్రిన్సిపల్ షాహినా పర్వీన్

అనారోగ్యంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు గ్రామానికి చెందిన కోతుల జాబిల్లి (65) ఆదివారంఉదయం 7 గంటల సమయంలో గూడూరు మునగాల రోడ్డు సమీపంలో కురువ సవారి పొలంలో మృతి చెందాడు సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గత కొంతకాలం నుంచి కోతుల జాబిల్లి అనారోగ్యంతో బాధపడుతూ మద్యానికి బానిసై మృతి చెందాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. గూడూరు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE IInd ADDL DIST JUDGE,KURNOOL AT ADONI.

O.S. No:7 /2020

Between:
Ballekal Govindamma ….Plaintiff/Petitioner
V/s
1.B.Srinivasulu & 7others
…Defendants/Respondents

NOTICE TO YOU RESPONDENT NO: R4 & R5

To,
R4.Indramma D/o B.Jaya ram, Hindu, aged about 50 years, D/o: 19/124, B.N.Takies Road, Adoni
R5. Jayalakshmi D/o B.Jaya ram, Hindu, aged about 45 years, D/o: 19/124, B.N.Takies Road, Adoni

Where as the above appellant/petitioner has filed an appeal suit against the defendants/respondents.You.no:4 & 5 is the respondents in the petition and in the suit. The said suit is posted to 19/06/2024 for your appearance. You will have to appear before the above said court at 10.30 am or through a pleader and answer the same. If you failed in appearance the matter may be decided as Ex-parte.

Advocate for the Petitioner
M.YASEEN BASHA,
ADVOCATE,
CELLNO: 9441113953
SHOP NO:14, BESIDE ROATARY CLUB,
RAILWAY STATION, ADONI.